క్లుప్తంగా

బాలల రక్షణ చట్టాలపై అవగాహన



బోధన్: బోధన్ లీగల్ సర్వీసెస్ యూనిటీ ఫర్ చిల్డ్రన్స్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మెప్మా కార్యాలయంలో మహిళా సిబ్బందికి బాలల రక్షణ చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్యవక్తగా విచ్చేసిన సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావు బాలల హక్కులు, బాల్య వివాహాల రద్దు చట్టాల గురించి వివరించారు. మెప్మా జిల్లా రిసోర్స్‌పర్సన్స్ కో–ఆర్డినేటర్ మాధురి, పీఆర్పీ శ్రీనివాస్, పారా లీగల్ వలంటీర్లు పద్మా సింగ్, రమణ, మెడిటేషన్ కమ్యూనిటీ మెంబర్ సుజాత, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



ఆర్మూర్‌టౌన్: వాహనదారులు మద్యం సేవించి నడపొద్దని ట్రాఫిక్ సీఐ రమేశ్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. వాహనదారులు తమ వాహన ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ముత్తన్న, పీసీ నారాయణ పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం సంఘటితం కావాలి



పెర్కిట్: రాజ్యాధికారం కోసం బీసీ సంఘాల సభ్యులు సంఘటితం కావాలని బీసీ పొలిటికల్ అవేర్నెస్ కమిటీ చైర్మన్ దేవీదాస్ పిలుపునిచ్చారు. ఆర్మూర్ మండలం చేపూర్‌లో శనివారం బీసీ సంక్షేమ సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్ రుక్మాజి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి సత్తా చాటాలన్నారు. సమావేశంలో కంపదండి వినోద్ కుమార్, కె శ్రీనివాస్, జి ప్రశాంత్, సాకలి సాయన్న, రాములు, భాజన్న, బి లింగన్న, చిన్న సాయి, గంగాధర్, సల్లగరిగె లింగన్న, ఎస్ గంగాధర్, కె హరీశ్ పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ ఎదుట నిరసన



బోధన్: బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని ఇతర చోటుకు తరలించే ఆలోచనను విరమించుకోవాలని ఎన్డీఎస్ఎల్ కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని షుగర్ ఫ్యాక్టరీ గేటు ఎదుట కార్మిక నాయకులు బీజేపీ నియోజకవర్గ నాయకుడు అడ్లూరి శ్రీనివాస్‌తో కలిసి నిరసన తెలిపారు. ప్రస్తుతం ఉన్న చోటు నుంచి ఇతర చోటుకు తరలిస్తున్నారని ప్రచారం జరుగుతోందని, దానిని యథాస్థానంలో నడపాలని డిమాండ్ చేశారు. నాయకులు ఉపేందర్, రవి శంకర్ గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, దాసు పాల్గొన్నారు.

పల్లె గంగారెడ్డికి సన్మానం



పెర్కిట్: జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నియామకమైన పల్లె గంగారెడ్డిని అంకాపూర్‌లో చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మధుశేఖర్ శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, సంగెం అనిల్ కుమార్, రుయ్యాడి రాజేశ్వర్, బండి శ్రీహరి, కొమ్ముల గంగారెడ్డి, సైదు రమేశ్, కోలా రాము, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు సమావేశం

కోటగిరి: సాగునీటి కాలువల సరిహద్దులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ పేర్కొన్నారు. కోటగిరిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని పార్టీల వారు సమావేశానికి హాజరై భవిష్యత్ కార్యాచరణకు సలహాలు అందించాలని కోరారు. నాయకులు గుడాల రాములు, శ్రీనివాస్, దత్తు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలో వైద్యుల కొరత

- నాగాపూర్‌లో రెండేళ్లుగా అందని వైద్య సేవలు
- ఇబ్బందుల్లో గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు



బాల్కొండ: గ్రామ ప్రజలకు దూర భారాన్ని తగ్గించి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసింది. కానీ బాల్కొండ మండలంలోని నాగాపూర్‌లో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన పల్లె దవాఖానాలో వైద్య సేవలు అందడం లేదు. దీంతో ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాటి పాలకులు ఈ పల్లె దవాఖానాను రెండేళ్ల క్రితం అట్టహాసంగా ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు వైద్యులను నియమించలేదు. నిబంధనల ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోనే పల్లె దవాఖాన నిర్మించాలి. కానీ నాటి పాలకుల ప్రత్యేక శ్రద్ధతో నాగాపూర్‌లో నిర్మించారు. ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు వైద్యసేవలు అందడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పల్లె దవాఖానాలో వైద్య సేవలు అందించేందుకు ఎంఎల్‌హెచ్‌పీవో(మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ ఆఫీసర్)ను నియమించారు. కానీ ఇక్కడ నిబంధనలు అడ్డు రావడంతో ఇప్పటి వరకు నియమించలేదు. దీంతో ఏఎన్ఎం పల్లె దవాఖానను సబ్ సెంటర్ కోసం ప్రతి బుధవారం మాత్రమే తెరుస్తున్నారు. ఆ ఏఎన్ఎంకు బస్సాపూర్, నాగాపూర్ గ్రామాలు ఉండటంతో పని ఒత్తిడి ఎక్కువగానే ఉంటోంది. దీంతో గ్రామస్తులకు సకాలంలో వైద్య సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు. దీంతో వైద్య సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి తిప్పలు తప్పడం లేదు. ఇకనైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి పల్లె దవాఖానాలో వైద్యులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వైద్య సేవలు అందేలా..

నాగాపూర్‌లో ఉన్న పల్లె దవాఖానాలో ఎంఎల్‌హెచ్‌పీవోను నియమించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. త్వరలోనే వైద్యుడిని నియమించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో వైద్య సేవలు అందేలా చూస్తాం.

– డాక్టర్ స్రవంతి, మెడికల్ ఆఫీసర్, కిసాన్‌నగర్

కొనసాగుతున్న సర్వే



కల్లెడిలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్



ఎడపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో రేషన్‌కార్డుల కోసం చేస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్వేకు సంబంధించిన సర్వేను జీపీ కార్యదర్శి, ఏఈవోలను అడిగి తెలుసుకున్నారు.

మాక్లూర్/ బాల్కొండ: మాక్లూర్ మండలం కల్లెడిలో కొనసాగుతున్న రైతు భరోసా సర్వేను ఆలూర్ తహసీల్దార్ రమేశ్ శనివారం పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి రాంబాబుతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరాలను తెలుసుకున్నారు. వ్యవసాయానికి పనికిరాని భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములపై ఆరా తీశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జీపీ కార్యదర్శికి సూచించారు. ఏఈవో వసుధం, శ్రీనివాస్, మహేశ్, శివ ఉన్నారు. ముప్కాల్ మండలంలోని కొత్తపల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను మండల ప్రత్యేకాధికారిణి స్రవంతి పరిశీలించారు. ఈ నెల 20 వరకు సర్వేను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో నరేశ్ ఆనంద్, ఎంపీవో గౌస్ మొహినొద్దీన్, సిబ్బంది ఉన్నారు.



కొత్తపల్లిలో..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



అక్లూర్‌లో చెక్కు అందజేస్తున్న నాయకులు

వేల్పూర్/ బాల్కొండ/ కమ్మర్‌పల్లి: వేల్పూర్ మండలం అక్లూర్‌లో ఇద్దరు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిడుగు మల్లారెడ్డి, నాయకులు పద్మారావు, సాంబయ్య, శేఖర్, గంగాధర్, అశోక్ పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో, ముప్కాల్ మండలంలోని నల్లూర్, కొత్తపల్లి గ్రామాల్లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాల అధ్యక్షులు వెంకటేశ్, ముత్యంరెడ్డి, జైడి రవి, ఇమ్రాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, సుంకెట బుచ్చన్న, బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, వేముల గంగారెడ్డి, సింగిరెడ్డి శేఖర్, అజ్మత్ పాషా, అజార్, శివసరపు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండలో..



కమ్మర్‌పల్లిలో..

పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: విప్లవ సారథి లెనిన్ వర్ధంతి ముగింపు సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం పట్టణ కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో ఈ నెల 21న వర్ధంతి ముగింపు సభను నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్, పడాల శంకర్, సీతారాం, బొంతల సాయిలు, శంకర్, నాగభూషణం , భూమయ్య, పోశెట్టి పాల్గొన్నారు.

మామిడిపల్లిలో..



ఆర్మూర్‌టౌన్: మామిడిపల్లిలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభల పోస్టర్లను నాయకులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎం ముత్తన్న, నిఖిల్, ఎర్రన్న, సాయన్న, లక్ష్మి, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

దుప్పట్లు పంపిణీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు పాల్కం వేణు, దాచేపల్లి సంతోష్‌కుమార్, చేపూర్ గణేశ్, ఆకుల రాజు, గుజరాతి ప్రకాశ్, దాసరి గోపికృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా మరమ్మతులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో విద్యుత్ అంతరాయం లేకుండా మరమ్మతులు చేపడుతున్నట్లు డీఈ రాజేశ్వర్‌రావు శనివారం తెలిపారు. పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో ఉన్న సబ్‌స్టేషన్‌లో చేపడుతున్న మరమ్మతులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏడీఈ కృష్ణ, ఏఈలు, లైన్‌మన్‌లు, సిబ్బంది ఉన్నారు.

'డబుల్' ఇళ్లను పూర్తి చేయాలి



వర్ని: మండలంలోని కోటయ్య క్యాంప్‌లో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులకు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను శనివారం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకుడు మేకల మల్లేశ్ స్థానికులతో కలిసి పరిశీలించారు. వారి వెంట సుశీల, గంగా, లక్ష్మి, ఎలీషా, మారుతి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్‌కు చెందిన ప్రమీల ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ముత్తెన్న, రాజేందర్, చంటి ఉన్నారు.

పనులు పూర్తి చేయాలని ఆందోళన



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానికులు శనివారం ఆందోళన చేశారు. తరగతి గదుల నిర్మాణ పనులు ప్రారంభించి రెండేళ్లు కావస్తున్నా అసంపూర్తిగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పోతంగల్ తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కల్లూరి భజరంగ్, హన్మాండ్లు, విజయ్, రమేశ్, వెంకట్రావ్, నయూమ్, ఫారుఖ్, షాదుల్లా, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షకు 64 మంది గైర్హాజరు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రానికి 138 మంది విద్యార్థులను కేటాయించగా, 74 మంది హాజరైనట్లు ఎంఈవో ఆంధ్రయ్య తెలిపారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి



పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ 4వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వార్డు ఇన్‌చార్జి గుర్రం సునీల్‌రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెర్కిట్ సొసైటీ చైర్మన్ పెంట భోజారెడ్డి, శేఖర్ రెడ్డి, అక్షయ్, రాకేశ్, శివగౌడ్, లింబాద్రి, సాయన్న, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మహిపాల్ రెడ్డికి ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అటవీశాఖ మంత్రి ఏలేటి మహిపాల్‌రెడ్డి వర్ధంతిని బీజేపీ నాయకులు శనివారం నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రాంనగర్‌లో 56వ బూత్ అధ్యక్షుడు బారడ్ వినోద్ శుక్రవారం సాయంత్రం గుండె పోటుతో మృతిచెందాడు. శనివారం ఉదయం నిర్వహించిన వినోద్ అంత్యక్రియల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సైతం పాల్గొని వినోద్‌కు నివాళులు అర్పించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైన్ షాప్ తనిఖీ



నందిపేట్: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర్ మద్యం దుకాణంలో ఎక్సైజ్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు మద్యం దుకాణంలో రికార్డులను తనిఖీ చేశారు. మద్యం స్టాకు, అమ్మకాల వివరాలను తనిఖీ చేసిన తర్వాత బ్లైండర్‌స్ప్రైడ్ బాటిల్‌ను పరీక్షించి డిల్యూషన్ లేదని తేల్చారు. రసాయన పరీక్ష విశ్లేషణ కోసం నమూనా సేకరించారు. నిజామాబాద్ సీఐ బి దిలీప్, సిబ్బంది ప్రభాకర్, రవి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవీపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నవీపేట: రాబోయే స్థానిక, సంస్థాగత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధిపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. రుణమాఫీ కాని రైతుల ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, పట్టా పాస్‌బుక్‌లలోని లోపాలను సవరిస్తున్నట్లు తెలిపారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా సర్వే చేపట్టామన్నారు. అనంతరం పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సాయారెడ్డి, భగవాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసే వారికే..

ఎడపల్లి: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాసేవ చేసిన వారికి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ కమిటీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లుగా జరగని అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో జరిగిందన్నారు. గ్రామాభివృద్ధి పనుల పేరిట వసూళ్లకు పాల్పడితే ఎంతటి వారైనా సహించబోది లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పులిశ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, రజిత యాదవ్, నారాయణ చౌదరి, మల్కా రెడ్డి, రాజ్‌కుమార్, భాస్కర్ రెడ్డి, కిషన్ గౌడ్, జయవర్ధన్ గౌడ్, అమనుల, ఎజాజ్, సంజీవ్ పాల్గొన్నారు.

సాలూరలో ఎమ్మార్పీఎస్ ప్రచార రథయాత్ర





సాలూరలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు, పాటలు పాడుతున్న కళాకారులు

బోధన్: ఎస్సీ వర్గీకరణ అమలుకు ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో తలపెట్టిన వెయ్యి గొంతుకలు–లక్ష డప్పుల ప్రచార రథయాత్ర శుక్రవారం రాత్రి సాలూర మండల కేంద్రానికి చేరుకుంది. స్థానిక బస్టాండ్ నుంచి రథయాత్ర ర్యాలీ ప్రారంభించి గ్రామ వీధుల్లో కొనసాగించారు. దళితవాడలో చైతన్య సభను నిర్వహించారు. డప్పు కళాకారులు, గాయకులు ఆట పాటలతో అలరించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే సాంస్కృతి మహా ప్రదర్శనకు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మచ్చ దేవేందర్, నల్ల మహేందర్, డప్పు సంతోష్, రాంపూర్‌సాయి, నవీన్, సింగారి భూమయ్య, లింబూరి లక్ష్మణ్, మారుతి, ప్రవీణ్, అబ్బయ్య, యమునా తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట: ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయమని ప్రజా గాయకుడు, కవి, రచయిత మచ్చ దేవేందర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే 'వేయి గొంతులు–లక్ష డప్పులు' సాంస్కృతిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట స్వామి, ఆకారం రమేశ్, చింతల సాయన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



నవీపేటలో..

స్వర్ణోత్సవాలకు ముస్తాబైన పాఠశాల



నందిపేట్: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో 1973–74లో పదో తరగతి ప్రారంభమై 2023–24 వరకు 50 వసంతాలు పూర్తి చేసుకుంది. ఆదివారం పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించాలని పాత తరం నుంచి కొత్త తరం వరకు అందరూ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. దీంతో వేడుకకు పాఠశాల సిద్ధమైంది. గురువుల సన్మానంతో పాటు హాజరైన ప్రతి పూర్వ విద్యార్థికి మెమెంటోలు అందజేయనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40, పుష్ప-2(తెలుగు)-10.00
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.15, 4.20, 7.25, 10.30
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు) - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిక్చర్స్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.25, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35 డాకు మహారాజు(తెలుగు)-4.30
స్క్రీన్-3	డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ(హిందీ)-4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ(హిందీ)-10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ(హిందీ)-12.00 ఆజాద్(హిందీ)-3.05, 10.15 పుష్ప-02(తెలుగు)-6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,900	వెండి(కిలో)	95,000
22 క్యారెట్స్	74,650		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800